నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 27 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 27, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES

# బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు.. కాంగ్రెస్ అంటే స్కామ్‌లు

## హస్తం పార్టీని నమ్మితే కరెంట్ ఖతమే



చివ్వెంల మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరైన జనం, మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

12లో..

- దామోదర్ రెడ్డి హయాంలో మూడు కొట్లాటలు.. ఆరు కేసులు
- 60 ఏండ్లలో జరుగని అభివృద్ధిని పదేండ్లలోనే చేశా
- మూసీ మురికి నీటి నుంచి విముక్తి కల్పించాం
- డ్రైపోర్ట్, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో యువతకు ఉపాధి
- మనం వేసే ఓటు ఏం తెస్తదో ఆలోచించాలి
- బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- చివ్వెంల మండలం, సూర్యాపేట టౌన్‌లో ఎన్నికల ప్రచారం

బీఆర్ఎస్ అంటే స్కీమ్‌లు, కాంగ్రెస్ అంటే స్కామ్‌లు అని ఏ పార్టీ వల్ల మేలు జరుగుతుందో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. చివ్వెంల మండలంలోని పలు గ్రామాలతోపాటు సూర్యాపేట పట్టణంలో మంత్రి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి హయాంలో మూడు కొట్లాటలు, ఆరు కేసులు తప్ప జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. సూర్యాపేటలో అరవయ్యేండ్లలో జరుగని అభివృద్ధిని పదేండ్లలోనే చేశామని, అరోపణలు చేస్తున్న వారు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పదవులతో సొంత లాభం చూసుకునే కాంగ్రెస్ నాయకులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

*– చివ్వెంల, నవంబర్ 26*

- పెట్టుబడి సాయం రైతులకా.. కౌలు దారులకా.. అనేది వాళ్లే తేల్చుకోవాలట!
- కౌలుదారులకు రైతుబంధు అంటూ అసలు రైతులకు ఎసరు
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై భగ్గుమంటున్న రైతులు
- ఇప్పటికే రైతుబంధు దుబారా అంటూ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు
- కౌలుదారు చట్టం తెస్తామంటున్న భట్టి విక్రమార్క
- ధరణినే ఎత్తేస్తామంటున్న రాహుల్ గాంధీ
- పల్లెల్లో అగ్గిరాజేస్తున్న కాంగ్రెస్ నేతలు

9లో..

# రైతు బంధుపై కాంగ్రెస్ చిచ్చు

## రైతులు, కౌలుదారులకు లొల్లి పెడుతున్న రేవంత్‌రెడ్డి



సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కార్యదీక్షతో వ్యవసాయం పచ్చబడి, రైతుల మొహాల్లో వెలుగులు నిండుతున్న తరుణంలో కాంగ్రెస్ పెద్దలు ఓర్వలేక పోతున్నారు. రోజుకో తీరుగా రైతును భయభ్రాంతులకు గురి చేసేలా కాంగ్రెస్ అగ్రనేతలు మాటల తూటాలు పేలుస్తున్నారు. ఇప్పటికే 24 గంటల కరెంట్‌పైనా, ధరణి పోర్టల్‌పైనా, భూమి హక్కులపైనా, రైతుబంధు డబ్బులపైనా అక్కసు వెళ్లగక్కారు. వీటి నుంచి తేరుకోక ముందే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మరో బాంబు పేల్చాడు. కౌలుదారులకు రైతుబంధు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు ఏకంగా అసలు భూ యజమానులైన రైతులకు కుచ్చుటోపీ పెట్టే కుట్రలకు తెరలేపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధును భూ యజమాని లేదా కౌలుదారుల్లో ఒక్కరికి మాత్రమే ఇస్తామంటూ అసలు కుట్రను బయటపెట్టారు. ఎవరు తీసుకునేది వాళ్లే తేల్చుకోవాలంటూ మాట్లాడారు. ప్రొఫెసర్ డాక్టర్ కె.నాగేశ్వర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రైతుబంధు ఇద్దరిలో ఎవరైనా ఒక్కరికే ఇస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు. దాంతో ఆరేండ్లుగా ఎలాంటి రందీ లేకుండా రైతుబంధు సాయం పొందుతున్న రైతుల్లో గుబులు మొదలైంది. ఎన్నికలు కాకముందే ఇన్ని రకాలుగా మాట్లాడితే చేతికి అధికారమిస్తే రైతులు సర్వనాశనమేనన్న చర్చ సర్వత్రా సాగుతున్నది. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పేందుకు రైతన్నలు సిద్ధమవుతున్నారు.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 26 (నమస్తే తెలంగాణ)*

## కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకులు ఆగమే



కోదాడ పట్టణంలోని 27వ వార్డులో ప్రచారం చేస్తూ జనానికి నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

4లో..

- రైతులకు మళ్లీ ఉరి తాళ్లే దిక్కు
- ఓడిపోతున్నామనే భయంతో కాంగ్రెస్ అసత్య ప్రచారాలు
- ప్రజలకు అండగా ఉంటా.. బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

## సంక్షేమం, అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌కే ఓటెయ్యాలి



గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, చిత్రంలో బీఆర్ఎస్ నాయకురాలు శంకరమ్మ

- ప్రతి ఇంటికీ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- డెడ్ స్టోరేజీలోనూ పంటలకు సాగర్ నీరు విడుదల చేయించాం..
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులది పదవీ వ్యామోహం
- గరిడేపల్లి మండలంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం

2లో..